


ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం ఫిబ్రవరి 08 , 2024 | 9 పేజీలు

# అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్న నాగోబా జాతర

నాగోబా జాతరకు శ్రీకారం చుట్టిన మెస్రం వంశీయులు
- ఈనెల9న ఆదివాసీల సంప్రదాయాల ప్రకారం మహపూజలతో జాతర ప్రారంభం
- పది రోజుల పాటు కొనసాగనున్నా నాగోబా జాతర
- మర్రి చెట్టు వద్ద తుమ్ పూజలు చేసిన మెస్రం వంశీయులు

వివరాలు 2లో



# కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసిన

## ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా,ఫిబ్రవరి 07,సూర్య మేజర్ న్యూస్**

జాతీయ రహదారుల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ముధోల్ నియోజకవర్గంలోని రోడ్డు,రవాణా సమస్యలను విశ్లేషక పూర్వకంగా వివరిస్తూ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. వీరితో పాటుగా నిర్మల్ ఎమ్మెల్యేల మహేశ్వర్ రెడ్డి,ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్,సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు,తదితరులు ఉన్నారు.



# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని జిల్లాలో విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



5 లో

# 15 మంది కోడి పందెం రాయుళ్ల అరెస్ట్



**బెజ్జూర్,జనవరి07,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని సలుగుపల్లి గ్రామ శివారులో కోడి పందాలు ఆడతున్న వారిని బుధవారం టాస్క్ స్పోర్ట్స్ అధికారులు అరెస్ట్ చేశారు.సలుగుపల్లి గ్రామ శివారులో కోడి పందాలు ఆడతున్నారన్న పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు బుధవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కోడి పందాల నిర్వాహకులు మరియు కోడి పందాలు ఆడుతున్న మొత్తం 15 మందిని అదుపులోకి తీసుకున్నామని,వారి వద్ద నుండి 41,740/ రూపాయల నగదు,నాలుగు పందెం కోళ్ళు,11 మొబైల్లు,10 కత్తులు,5 బైకులు స్వాధీనపర్చుకుని వారిని బెజ్జూర్ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ సందీప్ కుమార్,పీసీ లు మధు,రమేష్,సంజీవ్,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# అతిథి ఉపాధ్యాయులకు అండగా ఉంటాం - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**కడెం,ఫిబ్రవరి 07,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 8 సంవత్సరాలుగా పనిచేస్తున్న అతిథి ఆధ్యాపకులు కన్సాలిడేటెడ్ పే తో 12 నెలల వేతనం ఇస్తూ వీరిని ఎంటిఎస్ గా పరిగణించాలని కోరుతూ కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అతిథి ఆధ్యాపకులు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. సానుకూలంగా ఎమ్మెల్యే స్పందిస్తూ అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు అండగా వుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఎంపీపీ అలెగ్జాండర్, అతిథి ఆధ్యాపకులు సట్ల రాజు,వెంకటరమణ, మౌనిక, ఎంపిటిసి రమేష్లు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్న నాగోబా జాతర

- నాగోబా జాతరకు శ్రీకారం చుట్టిన మెస్రం వంశీయులు
- ఈనెల9న ఆదివాసీల సంప్రదాయాల ప్రకారం మహాపూజలతో జాతర ప్రారంభం
- పది రోజుల పాటు కొనసాగనున్నా నాగోబా జాతర
- మర్రి చెట్టు వద్ద తుమ్ పూజలు చేసిన మెస్రం వంశీయులు



**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండవ గిరిజన జాతరగా పేరుపొందిన మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం నాగోబా జాతర ప్రతి ఏటా అమావాస్య రోజున ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాల ప్రకారం అర్ధ రాత్రి మహపూజలతో మెస్రం వంశీయులు జాతర ప్రారంభిస్తారు. ఈ ఏటా కూడా ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాల ప్రకారం ఈ నెల 9 తేదీ నుండి ప్రారంభమై నాగోబా జాతర ప్రారంభానికి



మెస్రం వంశీయులు శ్రీకారం చుట్టారు.నాగోబా దేవత అభిషేకానికి అవసరమగు గంగాజలం సేకరణకు జన్నారం మండలంలోని హస్తినమడుగు గంగా నదిలో మెస్రం వంశీయులు దాదాపు 15 రోజులపాటు కాలినడకన పాదయాత్ర ప్రయాణం కొనసాగించి గంగాజలం సేకరించారు.తిరుగు ప్రయాణంలో వివిధ గ్రామాల్లో పొలిమేరలో బస చేస్తూ 5వతేదీన ఇంద్రవెల్లి ఇంద్ర దేవికి వద్ద మెస్రం వంశీయులు కుటుంబ సమేతంగా ఒకే చోట చేరుకొని ఇంద్ర దేవికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కేస్లాపూర్ లోని మర్రి చెట్టు వద్ద చేరుకొని మూడు రోజుల పాటు ( తుమ్) కార్యక్రమాలు కొనసాగునున్నాయి. చనిపోయిన మెస్రం వంశీయులకు కర్మ ఖండ కార్యక్రమాలు నిర్వహిస్తారు. తదనంతరం నాగోబా ప్రాంగణంలో చేరుకొని కొత్తగా పెళ్లయిన కొడలను (బెటింగ్) మెస్రం వంశీయులు పెద్ద దేవుళ్లైన నాగోబా దేవతను పరిచయం చేస్తారు.అమావాస్య రోజున అర్ధ రాత్రి మెస్రం వంశీయులు సంప్రదాయాల ప్రకారం వాయిద్యాలైన కలికొం డోలు సన్నాయి తుడం వాయిస్తూ మహా పూజలతో జాతర ప్రారంభిస్తామన్ని ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్ రావు తెలిపారు.నాగోబా జాతర దాదాపు పది రోజుల పాటు అంగ రంగ వైభవంగా కొనసాగునుంది.



# గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండలంలోని సాయిరాం నగర్, లక్కారాం, సుద్దగుడా, కల్లూరుగూడా, ఘన్ పూర్ గ్రామాలలో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయిందని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పటిష్ట చర్యలు చెపడతామన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజా ప్రభుత్వంలో సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. త్వరలో 6 గ్యారంటీలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి వైద్యులను ఆదుకోవాలి

## - ముధోల్ డివిజన్ సభ్యత్వ నమోదు ప్రారంభం



**ముధోల్,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు చికిత్సలు చేస్తున్న ఆర్.ఎం.పి పిఎంపి వైద్యులకు శిక్షణ అందించి ఆదుకోవాలని బైంసా డివిజన్ ఆర్ఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ కోరారు, బుధవారం ముధోల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ప్రతి ఆర్ఎంపీకి అర్హతను బట్టి శిక్షణ అందించాలని కోరారు, అర్హులైన ఆర్ఎంపి పిఎంపి వైద్యులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో చేర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్ముల సాగర్, ముధోల్ మండల అధ్యక్షులు దుర్గాప్రసాద్, కార్యదర్శి రవీందర్, మండల మండలంలోని ఆయా గ్రామాల ఆర్ఎంపీపీ ఎంపీ వైద్యులు పాల్గొన్నారు,

# బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తలమడుగు,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని సుంకిడి గ్రామంలో బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మను దహనం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి కి శమపన చెప్పాలని డిమాండ్ చేస్తూ చెప్పుతో బుద్ది చెప్పిన తలమడుగు మండల కార్యకర్తలు వారితో పాటు జడ్పీటిసీ గోక గణేష్ రెడ్డి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, ఎంపీటీసీ వెంకన్న యాదవ్, మాజీ జడ్పీటిసీ బాబాన్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ ప్రకాష్ రావు, ప్రతాప్, నారాయణ, యూత్ కాంగ్రెస్ గణేష్, తిరుపతి, నర్సింహులు, సుభాష్, ఫరూక్, రామన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు పలకలు అందించిన మాజీ సర్పంచ్ ప్రభ దేవురావు





**తలమడుగు,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు నాకు సహకరించాలని కుచులాపూర్ మాజీ సర్పంచ్ ప్రభ దేవరావు అన్నారు. తలమడుగు మండలంలోని కుచులాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ప్రభ దేవరావు లను అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు, వివో లీడర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది సర్పంచ్ పదవి ముగియడంతో ఘనంగా సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లను శాలువులతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ప్రభ దేవరావు స్థానిక గ్రామంలో నాలుగు అంగన్వాడి సెంటర్లలో ఉన్నటువంటి చిన్నారులకు సొంత డబ్బులతో పలకలను కొనించి అందించడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ పదవిలో ఉన్నంతకాలం గ్రామస్థులంతా నాకు సహకరించాలని ఇకముందు కూడా నా సేవలు ఇలాగే కొనసాగిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, గ్రామపంచాయతీ సెక్రెటరీ నరసింహులు అంగన్వాడి టీచర్లు అష వర్కర్లు గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కుచులాపూర్ మాజీ సర్పంచ్





**తలమడుగు,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరారు. తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయంలో కుచులాపూర్ మాజీ సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరు కావడం జరిగింది. వారు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, కిరణ్ కుమార్, కేదారేశ్వర రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రకాష్, దేవరావు, సునీత రెడ్డి, గంగాధర్, అభిరామ్ రెడ్డి, పోచ్చన్న పల్లవి వెంకన్న ఆశన్న అజయ్,ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహోన్నత త్యాగమూర్తి రమాబాయి అంబేద్కర

**గుడిహత్నూర్,ఫిబ్రవరి 07,సూర్య మేజర్ న్యూస్**



రమాబాయి 126 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని దమ్మచక్ర ప్రవర్తన బుద్ధవిహార్‌లో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మరియు భీమ్ టైగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మస్కే మాధవ్ మాట్లాడుతూ మాత రమాబాయి అంబేద్కర్ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. పేద పిసికి పిడకలు కొట్టి తన భర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చదువుల కోసం డబ్బులు పంపించిందన్నారు.అంబేద్కర్ అంత పెద్ద చదువులు చదవడానికి ముఖ్య కారణం మాత రమాబాయి అంబేద్కర్ అని అన్నారు. కటిక పేదరికం అనుభవిస్తూనే తన కడుపులో పిల్లల్ని పోగొట్టుకున్న తన జాతి బిడ్డల ప్రయోజనం కోసం సర్వం త్యాగం చేసిందని అన్నారు. అంబేద్కర్ ఈ సమాజంలో ఉన్న అంటరానితనం కుల వివక్షత సమసమాజ నిర్మాణ పోరాటంలో ఏనాడు అడ్డు తగలకుండా తన భర్తకు ఎంతో ప్రోత్సహంగా ఉండి జాతి ప్రయోజనాల కోసం తన బిడ్డలను త్యాగం చేసిన త్యాగధనురాలు మాత రమాబాయి అంబేద్కర్ అని తెలిపారు. ప్రతి ఒక్క మహిళ ఆమె అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాధవ్ ససానే, గోవింద్ బుద్దే, కుశాల్ గజ్ భారే, కిషన్ బుద్దే, శంకర్, రమా మాత మహిళ మండల సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ గుడిహత్నూర్ ఇంద్రవెల్లి అధ్యక్షులుధాలే వినోద్

**గుడిహత్నూర్,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

గుడిహత్నూర్, ఇంద్రవెల్లి అధ్యక్షులు మన్నూరు గ్రామానికి చెందిన ఢలే వినోద్ ను ఉపాధ్యక్షులు ఇంద్రవెల్లి మండలంలోని



అందు నాయక్ గ్రామానికి చెందిన పద్వాల్, నానక్,నియమించడం జరిగిందని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బూర్ల నారాయణ తెలిపారు.

## సింగరేణి గనుల పై బాల్క సుమన్ దిష్టి బొమ్మ దహనం

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 07, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు అధ్వర్యంలో ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ పిలుపు



మేరకు బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా, అన్ని గనులు డిపార్ట్మెంట్లలో నాయకులు కార్యకర్తలు పాల్గొని, సుమన్ దిష్టి బొమ్మకు చెప్పుల దండలు వేసి దహన కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ రావు మాట్లాడుతూ బాల్క సుమన్ బెసరత్ గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, లేనిచో జిల్లాలో బాల్క సుమన్ ని తిరగనీయ కుండా కాంగ్రెస్, ఐఎన్టీయూసీ నాయకులు అడుగడుగునా అడ్డుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో భీమ్ రావు, గరిగా స్వామి, పేరం రమేష్, రావుల అనిల్, కళావేణ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## తలమడుగు మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**తలమడుగు,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎన్నార్జిఎస్ నుంచి రూ.7 కోట్ల రూపాయలు మంజూరు చెయ్యడానికి కృషిచేసిన మంత్రి ధనసరి సీతక్క కు బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ కృతజ్ఞతలు తెలియజేశారు. తలమడుగు మండలంలోని కజ్జర్ల రుయ్యాడి తలమడుగు డోర్లి,సుంకిడి లాల్ గడ లక్ష్మీపూర్ ఉండం గ్రామాలలో రూ.1.61 రూపాయలు మంజూరు కావడంతో బుధవారం ఆయా గ్రామాలలో డిసిసిబి చైర్మన్ అడ్డి బోజా రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్ తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్ సిసి రోడ్లు డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టారు. డి సి జి బి చైర్మన్ అడ్డి బొజా రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గానికి ఇన్ని కోట్లు ఇవ్వడం అభినందనీయమని అన్నారు.తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ మండలానికి కోటికి పైగా నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తున్న సీతక్కకు బోథ్ ఇంచార్జ్ ఆడే గజేంద్రకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాబన్న నాయకులు ప్రకాష్ రావు ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్ మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫిక్ రమేష్ రెడ్డి వెంకన్న యాదవ్ కమలాకర్ సోమన్న ప్రతాప్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిశుమందిర్ పాఠశాల విద్యార్థుల వ్యవసాయ క్షేత్ర పర్యటన



**భైంసా,ఫిబ్రవరి 07,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పులే నగర్ పాఠశాల విద్యార్థులు వారి బోధనలో భాగంగా భైంసా మండలంలోని చుచుంద్ గ్రామంలో గల వ్యవసాయ క్షేత్రాలకు వెళ్ళారు. ఈ సందర్భంగా గ్రామ రైతు బాబురావు పటేల్ పాఠశాల విద్యార్థులకు నేలల రకాలు,సేంద్రియ వ్యవసాయం,దీర్ఘకాలిక పంటలు,స్వల్పకాలిక పంటల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కల్పన,కృష్ణ,శివకుమార్,ఆనంద్,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## హంపోలి(కే) గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ కు ఘనంగా సన్మానం



**భైంసా,ఫిబ్రవరి 07,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం హంపోలి(కే) గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన నాయిబ్ తహశీల్దార్ అశోక్ ను అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ బండారి,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్,గ్రామ పెద్దలు సురేష్,సంభాజీ పాటిల్,కదం దత్తు పాటిల్,సాయినాథ్ పాటిల్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నర్సింగ్ ఆఫీసర్ కు సన్మానం

**భైంసా,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

నూతనంగా నర్సింగ్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన కుమారి దీప్తికి బుధవారం భైంసా పట్టణంలోని మైనార్టీ రెసిడెన్సి పాఠశాలలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా భైంసా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ జబ్బర్, గంధం సాయినాథ్ డివిజన్ అధ్యక్షులు మోహన్ కార్యదర్శి సాగర్, గ్రామీణ వైద్యుల సంఘం ముధోల్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ తదితరులు కాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు,



## వేకువ పౌండషన్ ఆధ్వర్యంలో పదవ తరగది విద్యార్థులకు ప్రేరణ తరగతులు



**పెంచికల్ పేట,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

జెడ్పిహెచ్ఎస్ పెంచికల్పేట్ పాఠశాలలో వేకువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం లీడ్ ఇండియా ఆర్గనైజేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ ఆచార్య, తిరుపతి ప్రేరణ వక్తలు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మెమోరీ టిప్స్, సమయపాలన, ఏకాగ్రత, జీవిత లక్ష్యాలు ఏర్పరచుకోవడం, మానవ విలువలు మొదలగు విషయాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయం నిర్మల ఫౌండేషన్ ప్రతినిధులు శంకరయ్య, ప్రేరణ వక్తలు శ్రీనివాసాచార్య,తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయులు, జడ్పిఎస్ఎస్, కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఆర్టియు టిఎస్‌ను మోసం చేసిన మండల ప్రధాన కార్యదర్శి సస్పెండ్

**తలమడుగు,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

పిఆర్టియు టిఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా ఉన్నటువంటి నవీన్ యాదవ్ ఎవరికి చెప్పకుండా ఈ సంఘంలో నుంచి టి పిఆర్టియులోకి పోవడంతో ఓ బాధ్యత గల మండల పోస్టులో ఉండి తన సొంత ప్రయోజనాల కోసం పిఆర్టియు టిఎస్ నాయకులకు ఏమాత్రం చెప్పకుండా సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినందుకు సంఘ ప్రాథమిక సభ్యత్వం సంఘ బాధ్యతల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కూడాల రవీందర్ సత్యనారాయణ గౌడ్ మండల అధ్యక్షులు మహేందర్ యాదవ్‌లు తొలగిస్తున్నట్లు తెలిపారు. నర్రా నవీన్ యాదవ్‌కు ఈ సంఘంతో ఎలాంటి సంబంధం లేదని వెంటనే వారిని పిఆర్టియు టిఎస్ సంఘం నుంచి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలు తెలిపారు.

## ఈ నెల 8న ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శిచే 3వ ఉమ్మడి జిల్లా సమావేశం..జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల ఓటరు జాబితా పరిశీలకులు, ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి. భారతి లక్పతి నాయక్చే ఈ నెల 8వ తేదీన నిర్మల్ జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా 3వ సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఈ నెల 8వ తేది ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సమావేశానికి మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు హాజరవుతారని, జిల్లా శాఖల సంబంధిత అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## రుయ్యాడి స్పెషల్ ఆఫీసర్ సన్మానించిన గ్రామస్తులు

**తలమడుగు,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

సర్పంచ్ పదవులు ఐదు సంవత్సరాలు పూర్తి చేసి ఇటీవల వారి స్థానంలో మండల అధికారులను జిల్లా కలెక్టర్ ఇటీవల నియమించిన సంగతి తెలిసిందే అందులో భాగంగా తలమడుగు మండలంలోని రుయ్యడి గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా తలమడుగు డిప్యూటీ తాసిల్దార్ ప్రభాకర్ ను నియమించడంతో వారు మొదటిసారి గ్రామానికి రావడంతో గ్రామస్తులు శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సెక్రెటరీ అభయ్ సుదర్శన్ రెడ్డి గంగాధర్ ప్రకాష్ రెడ్డి మల్లేష్ సంజీవరెడ్డి యువకులు తదితరులున్నారు.



# ప్రత్యేక కార్యక్రమం ద్వారా గ్రామాలలో పూర్తి స్థాయి పారిశుద్ధ్యం...జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,07,సూర్య మేజర్ న్యూస్ :** ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్లో భాగంగా ఈ నెల 7 నుండి 14వ తేదీ వరకు జరుగనున్న కార్యక్రమాల ద్వారా గ్రామాలలో పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం జరిగేలా ప్రత్యేక అధికారులు, పంచాయతీ అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని కాసిపేట మండలంలోని కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సాలెగూడ, గట్రావుపల్లి, దేవాపూర్ గ్రామాలలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,



విధులలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని అన్నారు. ఆసుపత్రి రిజిస్టర్లు, రికార్డులతో పాటు ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలను ఆకస్మిక తనిఖీ చేశారు. సర్పంచ్ల పదవీకాలం ముగిసినందున గ్రామపంచాయతీల అభివృద్ధి కొరకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీలో జరిగే అభివృద్ధి పనులను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలోని నివాస ప్రాంతాలు, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి నిత్యం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథలో భాగంగా ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో పైప్లైన్ల లీకేజీ, ఇతర మరమ్మత్తు పనులను వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు వివిధ అంశాలపై కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, గ్రామపంచాయతీలో బకాయి ఉన్న ఇంటి పన్ను, ఇతర పన్నులను పూర్తి స్థాయిలో చెల్లించి ప్రజలు సహకరించాలని తెలిపారు. గ్రామాలలో పిచ్చి మొక్కల తొలగింపు, ప్రతి రోజు ఇంటింటి నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించడం లాంటి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాలలో నెలకొన్న ఇబ్బందుల వివరాలతో నివేదిక రూపొందించి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. రవికిరణ్, డా. శివప్రతాప్, డా. ఝాన్సీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని జిల్లాలో విజయవంతం చేయాలి..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 07,సూర్య మేజర్ న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా ఈ నెల 12న జరుగనున్న కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా



వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా టాస్ఫోర్స్ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణ, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? జి.సి. సుబ్బారాయుడుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన జరగనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని సంబంధిత శాఖల అధికారుల



సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, ఒకేషనల్, పాలిటెక్నిక్ కళాశాలలు, ఐ.టి.ఐ.లు, అంగన్వాడీ కేంద్రాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు అందించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని విద్యార్థినీ, విద్యార్థులందరికీ 100 శాతం నివారణ మాత్రలు అందించే లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా కృషి చేయాలని, ప్రతి సంవత్సరం 1 నుండి 19 సంవత్సరాల వయస్సు వరకు 2 సార్లు మాత్రలు అందించడం జరుగుతుందని, 2 సంవత్సరాల వయసు లోపు వారికి అర మాత్ర, 2 నుండి 19 సంవత్సరాల వయసు వారికి 1 మాత్ర అందించడం జరుగుతుందని తెలిపారు. 2023 సంవత్సరం ఆగస్టు 3వ తేదీ వరకు 1 లక్షా 92 వేల 709 మందికి మాత్రలు అందించడం లక్ష్యంగా నిర్దేశించగా 100.11 శాతంతో 1 లక్షా 92 వేల 927 మందికి అందించి లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసాంతం వరకు 1 లక్షా 92 వేల 709 మందికి అందించడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, పూర్తి స్థాయిలో సాధించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. జనవరి 23 నుండి 27వ తేదీ వరకు జిల్లా, డివిజన్ స్థాయిలో, 24 నుండి 31వ తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో శిక్షణ ఇవ్వడం జరిగిందని, నులిపురుగుల నివారణ మాత్రలను ఇంటికి ఇవ్వవద్దని, సంబంధిత అధికారులు పర్యవేక్షణలో అందించాలని తెలిపారు. ఈ నెల 19న మోప్ అప్ డే, మార్చి 3వ తేదీన పల్స్ పోలియో దినోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 0-5 సం౹౹ల వయస్సు గల 75 వేల 737 మంది పిల్లలకు 510 పోలియో కేంద్రాల ద్వారా పోలియో చుక్కలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మార్చి 4 నుండి 6వ తేదీ వరకు ఇంటింటికి తిరుగుతూ పిల్లలకు పోలియో చుక్కలు అందించడం జరుగుతుందని, పోలియో రహిత జిల్లాగా మంచిర్యాలను తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, స్వయం సహాయ బృందాలను భాగస్వామ్యం చేస్తూ సమన్వయంతో పని చేస్తూ విజయవంతం చేయాలని, జిల్లాలో ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య- ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యాధికారులు, ప్రోగ్రామ్ అధికారులు, మాస్ మీడియా అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రసవం ఆసుపత్రిలోనే జరుగాలి..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో గర్భం దాల్చిన ప్రతి మహిళ ప్రసవం ఆసుపత్రిలోనే జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? జి.సి. సుబ్బారాయుడుతో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యాధికారులు, సామాజిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు, మాతా శిశు ఆసుపత్రి వైద్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, ఫేస్ యాప్ హాజరును ఖచ్చితంగా నమోదు చేయాలని, ఉదయం సమయంలో తప్పనిసరిగా ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందించిన తరువాత వారి పరిధిలోని గ్రామాలను సందర్శించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భం దాల్చిన ప్రతి మహిళ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించాలని, సమయానుసారంగా గర్భిణులకు నిర్వహించవలసిన వైద్య పరీక్షలను ఖచ్చితంగా చేయాలని, 3వ, 4వ పరీక్షలను మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గైనకాలజిస్టుల ద్వారా చేయించాలని తెలిపారు. ప్రతి గర్భిణి వివరాలను పరిశీలించడం జరుగుతుందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలోని గర్భిణుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, నమోదు కాని వారి వివరాలను సేకరించాలని, ఈ ప్రక్రియలో సూపర్వైజర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ తమ పరిధిలోని గర్భిణుల వివరాలను 100 శాతం నమోదు చేయాలని, ఎలాంటి సమస్య తలెత్తినా వ్రాత పూర్వకంగా తెలియజేయాలని ఆదేశించారు. "సాధారణ ప్రసవాలు ముద్దు సిజేరియన్లు వద్దు, ముహూర్తపు ప్రసవాలు వద్దు" అనే నినాదంతో మహిళల్లో అవగాహన కల్పించాలని, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో సిజేరియన్ ప్రసవాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వైద్యాధికారులు, వైద్యులు సాధారణ



ప్రసవాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని, గర్భిణులకు ఆత్మస్థైర్యం, నమ్మకం కలిగించాలని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. విధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం వహించి లక్ష్యాలను పూర్తి చేయని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఆర్.ఎం.ఓ. డా.భీష్మ, మాతా శిశు ఆసుపత్రి ఇన్చార్జ్ డా.వేదవ్యాస్, ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోథ్, సోనాల మండలల్లో బాల్క సుమన్ ఫ్లెక్స్ దహనం



**బోథ్ ,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

ముఖ్యమంత్రిపై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నిరసనలో భాగంగా బోథ్, సోనాల మండల కేంద్రంలలో నీ బస్టాండ్ సమీపంలో బాల్క సుమన్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు.బాల్క సుమన్ తెలంగాణ ముఖ్యమంత్రి పై చేసిన పౌరుష పదజాలాన్ని వెనక్కు తీసుకొని ముఖ్యమంత్రికి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి డిమాండ్ చేశారుఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ ఉన్నత చదువు చదివి, చట్టసభలకు ప్రాతినిధ్యం వహించి కనీసం చట్టసభల గౌరవ మర్యాదలు లేకుండా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులపై పౌరుష పదజాలంతో, అసభ్యకర పనులతో విమర్శించడం ప్రజాస్వామ్యంలో ఉపేక్షించరనిది కావున చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భోథ్ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట బాల్క సుమన్ ఫ్లెక్సీ దహనం చేయడం జరిగింది ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ పైన, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైన దురుద్దేశపూర్వక విమర్శలు మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భోథ్, సోనాల మండలాలకు చెందిన పార్టీ ప్రతినిధులు, నాయకులు,మండల ప్రధాన కార్యదర్శిరాజు రెడ్డి ఇట్టేడి, భోథ్ ఎంపిటిసి సభ్యులు కుర్మ మహేందర్, నల్ల శ్రీకాంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, విలాస్ రెడ్డి, షేక్ అబుద్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, వంశి రెడ్డి, రాజశేఖర్ ,సంజీవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



**కడెం,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఒక వరమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం కడెం మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో 52, మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి పథకం ఆర్థికంగా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.త్వరలో లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి పేదవాడి సంక్షేమం కోసం పాటుపడె ఏకైక ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలెగ్జాండర్, మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్, యువజన జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, కట్ల సాగర్, ప్రజా ప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శనివారం అక్కకొండ ఆలయ కొబ్బరి వేలంపాట

**కడెం,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

శ్రీ అక్కకొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఉత్సవాల్లో భాగంగా శనివారం దిల్దార్ నగర్ గ్రామపంచాయతీ వద్ద శనివారం ఉదయం 10 గంటలకు కొబ్బరికాయ, లడ్డు, పులిహొర, బెల్లం వేలం వేయడం జరుగుతుంది అని ఆలయ కమిటీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఇట్టి వేలంపాట కార్యక్రమానికి ఆయా గ్రామాల భక్తులు,ఆలయ కమిటీ సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన కల్పించిన పోలీసులు




**కడెం,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలం పాండావపూర్, కన్నాపూర్ గ్రామం లలో వాహన దారులకు రోడ్డు భద్రత నియమాలు వివిధ అంశాలపై ఖానాపూర్ ఇన్స్పెక్టర్ మోహన్ అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో వాహన డ్రైవర్లు భాగస్వాములు కావాలని అన్నారు . ఈ సందర్భంగా ఖానాపూర్ సిఐ మోహన్ మాట్లాడుతూ రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని మరియు డ్రైవర్లు రోడ్డు మీద తమ వాహనాలను వ్యతిరేక దిశలో నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. అంతే కాకుండా పాండావపూర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో భాగంగ గ్రామంలోని ప్రతి ఇళ్ళలో సోదాలు నిర్వహించి, సరైన అనుమతి పత్రాలు లేని 32 ద్విచక్రవాహనాలు లను స్వాధీనం చేసుకొని వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగ సిఐ మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు తమ వాహనానికి సంబంధించిన అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. గ్రామంలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడెం ఎస్సై కొసన రాజు, ఏఎస్సైలు దేవ్, పోలిసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## పెర్సపెన్ వద్ద( కర్మకాండ) తుమ్ పూజలు

**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

వడ్ వృక్షం వద్ద సేద తీరుతున్న మెస్రం వంశీయులు బుధవారం నాడు రాత్రి తూమ్ (కర్మ కాండం) తూము పూజలు అర్ధరాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా చనిపోయిన తమ పూర్వీకుల పేరిట తూమ్ కార్యక్రమాన్ని ఈ రోజు రాత్రి నిర్వహించారు.నాగోబా ఆలయ వెనుకాల పేరిసా పెన్ వద్ద ఆవరణలో ఈ ఏడాది చనిపోయిన వంశస్తుల పేరిట ఇక్కడ కర్మ కాండం నీ ర్వహించడం వల్ల తమ పూర్వీకులకు ఆత్మ కు శాంతి కలుగుతోందని వారి నమ్మకం. ఈ సంవత్సరము గత ఏడాది కన్నా మేశ్రం వంశీయులు మహారాష్ట్ర ఇతర ప్రాంతాల నుండి అత్యధికంగా పాల్గొని ఈ తూమ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## నిరు పేద యువతి వివాహానికి చేయూత

**ఖానాపూర్,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**



ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి మాజీ మంత్రి వ్యక్తి గత సహాయకులు ఖానాపూర్ నివాసి ఒడ్డెపెల్లి కృష్ణంరాజు చేయుతనిచ్చారు. గ్రామానికి చెందిన నిమ్మల లక్ష్మి, ముత్తన్న దంపతుల కూతురు రిశిక వివాహానికి తనవంతు సహాయంగా 8,000 విలువైన మంగళ సూత్రం పుస్తె, మెట్టెలను ఒద్దేపల్లి కృష్ణం రాజు మిత్ర బృందం ఆధ్వర్యంలో కుటుంబీకులకు అందచేశారు. ఈ సహాయం అందించినందుకు గాను కృష్ణం రాజు కుటుంబానికి రిషిక కుటుంబసభ్యుల తో పాటు పలువురు నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## కుబీర్ అడేల్లి పోచమ్మ ఆలయ అభివృద్ధికి ధ్యాస కళాశాల యాజమాన్యం విరాళం

**కుబీర్,ఫిబ్రవరి 07,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలో అడేల్లి పోచమ్మ ఆలయ అభివృద్ధికి హైదరాబాద్ ధ్యాస జూనియర్ కాలేజ్ వారు సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ సాప పండరి కి 9000 రూపాయలు విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ ఈశ్వర్ చౌదరి,కాలేజ్ సిబ్బంది పుష్ప,వెంకటేశ్,కిరణ్ కుమార్ ఉన్నారు.



# రక్తదానం ప్రాణదానం..జీఎం మనోహర్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 7, సూర్య మేజర్ న్యూస్.**

రక్తదానం ప్రాణదానమని, సింగరేణి సంస్థ ఉత్పత్తితో పాటు ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు, రక్తదాన శిబిరాలు చేపడుతూ తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకుంటున్నామని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ అన్నారు. బుధవారం మందమర్రి ఏరియా వృత్తి శిక్షణ కేంద్రంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా ఏరియా జిఎం ఏ.మనోహర్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదంలో ఉన్న వ్యక్తికి రక్తదానం ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. ఈ శిబిరంలో ఏరియాలోని గనుల, డిపార్ట్మెంట్ల కార్మికులు, అప్రెంటీస్ కార్మికులతో రక్తదాన శిబిరం నిర్వహించామని తెలిపారు. మందమర్రి ఎంవిటిసి యాజమాన్యం ఇప్పటివరకు 37 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. బుధవారం రోజున మొత్తంగా 77 మంది రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల వారు రక్త నిల్వలు తగ్గాయన్న సూచన మేరకు తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని, సేకరించిన రక్తాన్ని తలసేమియా వ్యాధిగ్రస్తులకు మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని నిరుపేదలకు గర్భిణీ స్త్రీలకు కిడ్నీ డయాలసిస్ పేషెంట్ లకు అత్యవసర ఆపరేషన్లకు ఉచితంగా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు వారు అందజేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ వారి సేవలను కొనియాడుతూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ శైలేంద్ర సత్యనారాయణ, ఏరియా రక్షణ అధికారి రవీందర్, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, ఎంవిటిసి మేనేజర్ శంకర్, శిక్షణ అధికారి అశోక్ కుమార్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, ఎంవిటిసి ఓవర్ మెన్ రఘువరన్ తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా కేంద్రంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం

**నిర్మల్ ఫిబ్రవరి 7, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ సమావేశం మందిరంలో సాయంత్రం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మున్సిపల్ అధికారులుతో బుదవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ లలో పన్ను వసూల లక్ష్యాలను సాధించడానికి నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మున్సిపల్ కమిషనర్ సి ఎన్. రాజు ను ఆదేశించారు.గత ఏడాది ఎప్రిల్ నుండి ఇప్పటివరకు వసూలు చేసిన వివరాలను ఆర్ ఐ, బిల్ కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఇప్పటివరకు ఎంత పన్ను వసూలు చేశారు, ఎంతమందికి నోటీసులు జారీ చేశారు, ఎన్ని షాపులు సీజ్ చేశారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.వంద శాతం వసూలు పూర్తి చేయాలని మార్చి నెల వరకు ఆగకుండా ప్రతీ రోజు ఫీల్డ్ కీ వెళ్లి ఎక్కువ మొత్తం లో బకాయిలు ఉన్న వారిని గుర్తించి, మొండి బకాయిలను వెంటనే వసూలు చేయాలని, లేని పక్షంలో నోటీసులు జారీ చేసి సీజ్ చేయాలని ఆదేశించారు.మున్సిపల్ అధికారులు, సిబ్బంది తమ తమ విధులలో అలసత్వం వహించకుండా వచ్చే వారంలోగా సగం టార్గెట్ ను పూర్తి చేయాలని, పనిలో పురోగతి కనిపించాలని తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సివిఎన్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా కార్మెల్ పాఠశాల డైమండ్ జూబ్లీ వేడుకలు

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 7, సూర్య మేజర్ న్యూస్.**

చదువుల కోవెల కార్మెల్ పాఠశాల 60 సంవత్సరాల సుధీర్ఘ ప్రయాణం చేసిన సందర్భంగా మంగళవారం పాఠశాల అవరణలో డైమండ్ జూబ్లీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కళ్ళు మిరుమిట్లు గొలిపేల విద్యుత్ దీపకాంతులతో, కృత్రిమ మేఘాలను సృష్టిస్తూ బాణసంచా వెలుగుల్లో అత్యంత సుందరంగా రాబోయే సంవత్సరాలకు గుర్తుండి పోయేలా ఈవెంట్ ను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ జేవిఆర్ రెక్స్ ఎస్ జే సభకు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్, మాజి ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, పాఠశాల అభివృద్ధికి కారకులైన ఫాదర్ థామస్ విలియం, పలువురు బిషప్ లు, మున్సిపల్ కమిషనర్ గాదె రాజు, మండల ఎడ్యుకేషనల్ అధికారి పోచయ్య హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ కార్మెల్ పాఠశాలలో గత ఆరు దశాబ్దాలుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కార్మెల్ విద్యాసంస్థ పెద్దపీట వేస్తుందని, కార్మెల్ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదిగారని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ జేవిఆర్ రెక్స్ ఎస్ జే మాట్లాడుతూ 1963లో స్థానిక ప్రజల సహకారంతో నిర్మాణమైన పాఠశాల నేడు అంచెలంచలుగా ఎదిగి, 60 సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి సాధించిందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ఏకైక లక్ష్యంగా, క్రమశిక్షణతో నాణ్యమైన విద్యాబోధన అందించడంలో కార్మేల్ యాజమాన్యం ముందుందని, పాఠశాల ఈ స్థాయికి చేరుకోవడానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అందించిన సహకారంతో బాటు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం వల్ల సాధ్యమైందని వివరించారు. ఫీజుల కంటే విద్య ప్రమాణాలకు కార్మెల్ యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తుందని, పాఠశాల అధ్యాపకులు అంకితభావంతో పనిచేయడంతో అద్భుత ఫలితాలు సాధించడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా అన్ని సౌకర్యాలతో పాఠశాల ఆధునికరించడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు జూనియర్ కళాశాలను సైతం ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్య బోధన అందిస్తూ, ఉన్నత విద్య వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజల సహకారం మరువలేనిదన్నారు. అనంతరం అథిదులందరిని శాలువాతో సత్కరించి జ్ఞాపిక మెమెంటో ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, ప్రదర్శనలు వేడుకకు శోభను చేకూర్చాయి. ఇక్కడ విద్యా ప్రయాణాన్ని మొదలు పెట్టిన విద్యార్థులు వివిధ హోదాల్లో స్థిరపడి ఉన్నత స్థాయికి ఎదిగిన వారు సైతం నలు ములల నుండి వేడుకలకు హాజరయ్యారు. వీరితో బాటు పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు పాఠశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.





# ఘనంగా రమాబాయి అంబేద్కర్ 126 వ జయంతి

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 07, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పట్టణంలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్లో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 126 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన దళిత బహుజన నాయకులు, ముందుగా రామాబాయి చిత్ర పటానికి పూల మాల వేసి స్కూల్ పిల్లలకి పండ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో దళిత బహుజన నాయకులు పలిగిరి కనకరాజు , కనకం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రమాబాయి అంబేద్కర్ 1898 జన్మించి 1935 మరణించడం జరిగిందని ఆ మాతృమూర్తి అతి 9 సంవత్సరాల అతి చిన్న వయసులో బిఆర్ అంబేద్కర్ ని వివాహం చేసుకొని చిన్న వయసులోనే పిల్లలకి సంతానం ఇచ్చి అంబేద్కర్ చదువు నిమిత్తం విదేశాల్లో ఉండగా వారి పిల్లల ఆరోగ్యం బాగాలేక చనిపోతున్నా రూపాయి రూపాయి పోగుచేసుకున్న డబ్బులను అంబేద్కర్ చదువుల అగిపోవద్దు చదువుకొని ఈ దేశానికి అంబేద్కర్ ఎంతో పేరు తేవాలని ఆదర్శం కావాలని ఆ చదువుల నిమిత్తం డబ్బులు పంపించి వారి పిల్లలు చనిపోతున్నా అంబేద్కర్ ని చదువించి ఈ దేశానికి రాజ్యాంగం రాసే మహనీయున్ని తయారు చేసిన మహా మాతృమూర్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలిగిరి కనకరాజు,కనకం వెంకటేశ్వర్లు,దుర్గం గంగారాం, రేనికుంట్ల కుమార్, మల్లెత్తుల రాజేశం, ఉపాధ్యాయులు ఈ శ్రీనివాస్, అపరంజి , శ్రీధర్ పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ శుద్ధ జల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా పాలనాధికారి - ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ ఫిబ్రవరి 7, సూర్య మేజర్ న్యూస్**



మాడెగామ్‌లోని మిషన్ భగీరథ శుద్ధ జల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.దిలవర్పూర్ మండలం మాడేగాంలోని మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ,న్యూ లోలంలో శెగ్రిగేషన్ షెడ్, అవెన్యూ ప్లాంటేషన్,నర్సరీ,మురికాలువలు,ఓవర్ హెడ్ నీటి ట్యాంకులను బుధవారం జిల్లా పాలనాదికారి ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగంగా( బుధవారం) 7వ తేదీ నుండి 14 వరకు నిర్వహించనున్న కార్యక్రమంలో దిలవర్ పూర్ మండలం మాడెగాం లోని మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ను మొదటగా పర్యటించి అక్కడి వివరాలను నీటి శుద్ధి ప్రక్రియ, పంపింగ్ సామర్థ్యం, స్టోరేజ్ వంటి వివరాలను మిషన్ భగీరథ ఈ ఈ సందీప్ ని అడిగి తెలుసుకున్నారు.రాబోయే వేసవి నీ దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే ఇంటింటికి నల్లా నీరు వచ్చేలా చూడాలని ఆన్నారు.ఓ హెచ్ ఎస్ ఆర్ లను ప్రతీ రోజు రెండు సార్లు నింపాలని తెలిపారు.అనంతరం లోలం గ్రామపంచాయతీలో జరిగిన పారిశుధ్య పనులను పరిశీలించారు గ్రామంలోని శెగ్రిగేషన్ షెడ్ నర్సరీ అవెన్యూ ప్లాంటేషన్ ఓవర్ హెడ్ నీటి ట్యాంకులను పరిశీలించి, వారం రోజుల పాటు జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించి, మురికి కాలువల్లో నీటి నిల్వ ఉండకుండా చూడాలని ఆన్నారు.ఈ పర్యటన లో మిషన్ భగీరథ ఈఈ. సందీప్, ప్రత్యేక అధికారి సరిత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ మండల పంచాయతీ అధికారి అజీజ్ ఖాన్, గ్రామపంచాయతీ ఏపీవో దివ్య రెడ్డి , ,పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్ , ఐకెపి ఏపీఎం సిపి రాణి అంగనవాడి కళావతి ఆశా వర్కర్ లలిత ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందుల మహేష్ , డీలర్ కస్తూరి చిన్నయ్య, ఇతర మండల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం -జిల్లా పాలనాధికారి..ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ఫిబ్రవరి 7, సూర్య మేజర్ న్యూస్**

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులతో బుధవారం ఐడిఓసీలో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ గత సమావేశానికి, ఇప్పటికీ శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం, శ్యామ్ మామ్, న్యూట్రిషన్ గార్డెన్, మిషిన్ వాత్సల్య, అంగన్వాడి భవనాలు, తదితర వాటి పురోగతిని మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా సామ్ మామ్ పిల్లల పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని బరువు తక్కవగా ఉన్న వారి ని గుర్తించి పౌష్టికాహారం అందించాలని ఇంతకుముందే గత సమావేశంలోనే చెప్పడం జరిగిందని అయిననూ శ్యామ్ మామ్ పిల్లలను గుర్తించడంలో నిర్లక్ష్యం వహించి, సరైన సమాధానం చెప్పక పోవడ తో అసహనం వ్యక్తం చేశారు.ప్రభుత్వ, ప్రయివేట్ భవనాలలో ఉన్న అంగన్ కేంద్రాల వివరాలు,అందులో ఏమైన రిపేర్స్ ఉంటే నివేదికలు సమర్పించాలని ఆన్నారు.ప్రతీ అంగన్వాడీ కేంద్రాలలో న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిడబ్ల్యూఓ.ఇంచార్జి నాగమణి. సిడిపిఓ., సూపర్ వైజర్స్, ఐసిడిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## బెల్లంపల్లి కౌన్సిలర్ల ఆరోపణలను ఖండించిన చైర్ పర్సన్ శ్వేతా శ్రీధర్

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి0 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి మున్సిపల్ లో కాంగ్రెస్ గవ్నమెంట్ ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే కౌన్సిల్ మీటింగ్ లో హాజరు కావడం జరిగింది.ఎమ్మెల్యే 34 వార్డ్ లో కి సంబంధించిన వార్డ్ సమస్యలు అదే విధంగ శానిటేషన్ సమస్యల కోసం కౌన్సిలర్ లను అడగడం జరిగింది ఎమ్మెల్యే గొప్ప ఉద్దేశం బెల్లంపల్లి డెవలప్మెంట్ జరిగేలా ఒక నిర్ణయం తీసుకుని 10 రోజులలో ప్రతీ వార్డ్ సమస్య ఇవాల్లి అని చెప్పరు. 20 మంది స్వాతంత్ర కౌన్సిలర్స్ నా చైర్మన్ పదవి కొరకు అవిశ్వాసం పెట్టడం జరిగింది పార్టీ ఆదేశాల




మేరకు, ఎమ్మెల్యే సహకారంతో తో వీగిపోవడం తో ఓర్వలేక ఏదో విధంగా దలితురలిన నన్ను,ఇబ్బంది కి గురి చెయాలని నిన్న మీటింగ్ లో కౌన్సిల్ భర్త యూసఫ్ భాయ్ చనిపోయాక వారి కుటుంబానికి ఏదైనా సహాయం చెయ్యాలి అని కౌన్సిల్ అనుకోవడం మళ్ళీ ఇవడానికి ఎవరు ముందుకు రాలేదు అది జరిగింది 6బి4 2020 .4 సంవత్సరాల క్రితం ఇప్పుడు ఆ డబ్బులు చైర్మన్ తీసుకున్నారు అని నింద నా మీద మోపడం సరి అయినది కాదు.చనిపోయిన వారి డబ్బులు తినే అంత చిల్లర దాని కాదు అని ఎమ్మెల్యే కి చేపడంతో ఏదో విధంగా నన్ను ఇబ్బంది పెట్టాలని కౌన్సిలర్ లని చిల్లర వాళ్ళు అన్నాను అని నిరసన వ్యక్తం చేశారు ప్రతీ ఒకరికి తెలుసు ఎవరు కావాలని వ్యక్తిగతంగా నన్ను ఇబ్బంది పెడ్తునారు.ప్రజాస్వామ్యం లో ఎవరికైనా పార్టీ మారే హక్కు ఉంది ఇక్కడ నా ఇష్ట పూర్వకంగా నేను పార్టీ మారి కాంగ్రెస్ లో జాయిన్ అయి ఎమ్మెల్యే గడ్డం .వినోద్ సారథ్యంలో నేను 2 నెలలు నుండి పార్టీ కోసం పనిచేస్తున్నాను ఎవరికీ కోవర్ట్‌గా లేము ఇంకోసారి ఇష్టం వచ్చినట్టు బురద చల్లే ప్రయత్నం చేస్తే చుస్కుంటూ ఊరుకునేది లేదు ఎమ్మెల్యే సహకారంతో పట్టణం నీ డెవలప్ చేయడానికి సహకరించండి.బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత శ్రీధర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన అల్లం నరేందర్

**లక్షెట్టిపేట,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్**

పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయంలో నూతన సీఐగా అల్లం నరేందర్ బాధ్యతలు తీసుకున్నారు.



ఇంతకాలం ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన కృష్ణ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ కావడంలో ఆయన స్థానంలో ఇంతకాలం రెబ్బనలో సీఐగా విధులు నిర్వహించిన అల్లం నరేందర్ బదిలీపై వచ్చి పూర్తి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న సీఐకి లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం ఎస్సైలు లక్ష్మణ్, ప్రసాద్, సతీష్ పుష్పగుచం అందజేసి స్వాగతం పలికారు.

## అవార్డు గ్రహిత ఉపాధ్యాయులకు సన్మానం

**పెంబి, ఫిబ్రవరి 6, సూర్య మేజర్ న్యూస్:**

ఇటీవల ఖానాపూర్ డివిజన్ స్థాయిలో ట్రాస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన అబ్దుల్ కలాం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పెంబి మండలంలోని వివేకానంద పాఠశాల ఉపాధ్యాయులు ఉత్తమ కరెస్పాండంట్ గా పుప్పాల మల్లేష్, ఉత్తమ ఉపాధ్యాయులుగా భూక్యా కైలాష్, ఆరె శ్రీలత అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పెంబి మండల కేంద్రంలోని మున్నూరు కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ పురస్కారం అందుకున్న ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కారించి శు భాకాంక్షలు తెలుపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షులు గాండ్ల శంకర్, ఐదు వెంకటేష్, నరేందర్, చిన్నయ్య, రాజేందర్, సత్యందర్, ప్రవీణ్, కన్నె సాయి కిరణ్, సాయి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు ఓటు విలువను తెలుసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్

**మంచిర్యాల,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్:**

ప్రతి ఒక్కరు ఓటు విలువను తెలుసుకోవాలని, రాజ్యాంగం సామాన్య పౌరుడికి కల్పించిన ఓటు హక్కును ఎన్నికలలో ఖచ్చితంగా వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల



అధికారి వి.రాములు, చెన్నూర్ ప్రత్యేక సబ్-కలెక్టర్ సిడాం దత్తుతో కలిసి తహశిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బలమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు విలువ తెలుసుకొని ఎన్నికల సమయంలో ఓటు హక్కు గల ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. 18 సం॥ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు గల ప్రతి ఒక్కరు తమ ఓటు వినియోగించుకునేలా వివిధ ప్రచార పద్ధతుల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ.వి.ఎం., వి.వి. పాట్ల వినియోగ పద్ధతులు, ఓటరు అక్షరాస్యత ద్వారా పోలింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాల పరిధిలో దివ్యాంగులు, ట్రాన్ జెండర్లు తమ వివరాలు నమోదు చేసుకునేలా ప్రచారం చేపట్టాలని, వయోవృద్ధులు, పురుషులు, స్త్రీలు, దివ్యాంగులు, ఎన్.ఆర్.ఐ.లు, సర్వీస్ ఓటర్లు, ట్రాన్స్ జెండర్లు తమ వివరాలను ఓటరు జాబితాలో సరి చూసుకోవాలని తెలిపారు. దినపత్రికలు, ఛానళ్ళు, అవుట్డోర్ మీడియా, ప్రభుత్వ శాఖలు, డిజిటల్ & సోషల్ మీడియా లాంటి అనేక పద్ధతుల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పించేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ఎన్నికల సమయంలో ప్రజల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఫోటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024 ద్వారా నూతన ఓటరు నమోదు, మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ నెల 8వ తేదీన తుది జాబితా ప్రచురించేందుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా స్వీప్ యాక్టివిటీసను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులలో సి ఎస్ పి లు ట్రాన్సేషన్ జరిపిన పట్టించుకోని మేనేజర్

**వేమనపల్లి,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ గ్రామీణ బ్యాంకులలో సీఎస్పీలు ట్రాన్సేషన్ జరిపిన నీల్వాయి దక్కన్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శివ శంకర్ పట్టించుకోవడంలేదని దక్కన్ గ్రామీణ బ్యాంక్ కస్టమర్ లు సోమవారం నిలదీసిన పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి బ్యాంకు మేనేజర్ శివ శంకర్ వివరణ కోరగా ఏం చేసుకుంటావో చేసుకో అని కస్టమర్లపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని కస్టమర్లు ఎన్నిసార్లు ఎవరికి చెప్పిన పట్టించుకోవడంలేదని అదేవిధంగా బ్యాంకులో డబ్బులు తీసుకుంటే వెంటనే బ్యాంకు బ్యాలెన్స్ ప్రింట్ తీసి ఇవ్వవలసి ఉండగా ఇష్టానుసారంగా వవరిస్తున్నారు బ్యాంక్ ఖాతాదారులు లబదిబో అంటున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బ్యాంకు ఖాతాదారులకు అనుచిత వ్యాఖ్యలు చేయకుండా చూడాలని పై అధికారులు స్పందించి మేనేజర్ పై తగు చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుకుంటున్నారు.

## తల్లి రమబాయి 126 వ జయంతి

**ఖానాపూర్ టౌన్,ఫిబ్రవరి 07 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఐబి దగ్గర తల్లి రమబాయి 126 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్.టి.సెల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్, సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా నాయకులు నందిరామయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాచమల్ల అశోక్,భానాస ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ బొమ్మెన రాజ్ కుమార్, అంబేద్కర్ సంఘం నాయకులు మునుగురి నరేందర్,రాజేశ్వర్,రవి, కుమార్, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా పోటీల నిర్వహణ

**నిర్మల్ ఫిబ్రవరి 7, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం డిగ్రీ కాలేజ్లో 10, 12, 14 ఏళ్లలోపు బాలబాలికలకు రన్నింగ్, లాంగ్ జంప్ పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ భీమ్ రావు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి రమణారావు, అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి శామ్యూల్, వ్యాయామ ఉపాధ్యాయులు భూమన్న, వెన్నెల, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం ఈవిఎం అవగాహన కేంద్రం ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల,ఫిబ్రవరి07,సూర్య మేజర్ న్యూస్:**

ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్ అవగాహన కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసేందుకు వచ్చే అర్హత గల ఓటర్లకు ఓటు వేసే విధానాన్ని వివరించేందుకు ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓటు హక్కు గల ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో ఖచ్చితంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

## సీసీ రోడ్డు డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**ఖానాపూర్ టౌన్,ఫిబ్రవరి 07 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో సిసి రోడ్, డ్రైనేజీ పనులకు బుధవారం ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు భూమి పూజ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్ డ్రైనేజీ పనులకు 56 లక్ష రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. ఖానాపూర్ నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాష, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, ఖానాపూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజుర సత్యం, మండల కో ఆప్షన్ మెంబర్ మజీద్, నాయకులు అమానుల్లా ఖాన్, జంగిలి శంకర్, మాజీ ఉప సర్పంచ్ సాగర్, స్పెషల్ ఆఫీసర్ దీప్తి, పంచాయతీ సెక్రెటరీ కల్పన తదితరులు పాల్గొన్నారు.

## రమా బాయి అంబేద్కర్ త్యాగం చిరస్మరణీయం

**పెంబి, ఫిబ్రవరి 07, సూర్య మేజర్ న్యూస్:**

మాత రమాబాయి అంబేద్కర్ త్యాగం చిరస్మరణీయం అని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి మల్లెపెల్లి స్వామి అన్నారు. రమాబాయి 127 వ జయంతి సందర్భంగా పెంబి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రమాబాయి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా, బి ఆర్ అంబేద్కర్ చదువుకోనే సమయంలో ఆయనకు వెన్నంటే ఉండి తన పిల్లల ప్రాణాలను సైతం పోగుట్టుకుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుడిమెల మాధవ్, టేకం గణేష్,రాము, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం 2024

**నిర్మల్ ఫిబ్రవరి 7, సూర్య మేజర్ న్యూస్**

ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024 మూడవ పర్యటనలో భాగంగా ఉమ్మడి జిల్లా నిర్మల్, ఆదిలాబాద్ , కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఓటరు జాబితా పరిశీలకులుగా నియమించబడిన ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి. భారతి లక్ పత్ నాయక్ ఫిబ్రవరి 8వ తేదీన గురువారం (రేపు)ఉదయం 11.00 గంటలకు నిర్మల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్న సమావేశానికి హాజరు కానున్నారని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.ఈ సమావేశానికి నిర్మల్, ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ఈఆర్ఓలు.,ఏఈఆర్ఓలు తమనివేదికలతో సకాలంలో సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

## ప్రత్యేక సమావేశాలకు కాంగ్రెస్ పార్టీకి ప్రాధాన్యత ఇవ్వని ప్రత్యేక అధికారులు

### కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్



**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 7, సూర్య మేజర్ న్యూస్.**

గ్రామ పంచాయతీలో నిర్వహించే ప్రత్యేక సమావేశాలకు ఏ పార్టీకి ప్రాధాన్యం లేకుండా గ్రామంలోని గ్రామస్తులను, పెద్ద మనుషులను ప్రత్యేక అధికారులు ఆహ్వానించాల్సి ఉండగా కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఆహ్వానించడంలో ఆంతర్యం ఏమిటని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించగా, వారు గ్రామపంచాయతీలలో నిర్వహించే సమావేశాలకు గతంలో మాదిరి కేవలం బిఆర్ఎస్ నాయకులను మాత్రమే ఆహ్వానిస్తూ, ఒంటెద్దు పోకడలు పోతున్నారని ఇప్పటికైనా పంచాయతీలలో ప్రత్యేక సమావేశాలు ఏ పార్టీకి సంబంధం లేకుండా నిర్వహించి, గ్రామంలోని సమస్యలను చర్చించి, అభివృద్ధి తీర్మానాలు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల ఈ విషయంలో కలగజేసుకుని ప్రత్యేక అధికారులకు తగు సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు.